తెలంగాణ

# ప్రజావారధి

ప్రతి అడుగు నిజం వైపు

www.telanganaprajavaradhi.com

తెలుగు దినపత్రిక





హైదరాబాద్ మంగళవారం 18 - 08 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 4


# ప్రజావాణితో మండల స్థాయిలోనే ప్రజా సమస్యలు పరిష్కారం




ప్రజావారధి/మోత్కూరు

మండల స్థాయిలోనే ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తోందని ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో బాలాజీ నాయక్ అన్నారు. మోత్కూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలాజీనాయక్, తహసీల్దార్ జ్యోతి సోమవారం తొలిరోజు ప్రజావాణి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను సంబంధిత శాఖల అధికారులకు నేరుగా ఇవ్వవచ్చన్నారు. ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేస్తారని, వచ్చిన ఫిర్యాదు లను ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ జ్యోతి మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా వాణిలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. ప్రజావాణిలో 11 వినతి పత్రాలు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.నర్సయ్య, ఏవో కీర్తి, ట్రాన్స్ కో ఏఈ ప్రభాకర్ రెడ్డి, డీటీ యాదగిరి, వైద్యాధికారిని డాక్టర్ నిరోషా, పీఆర్ ఏఈ శివ కుమార్, మిషన్ భగీరథ ఏఈ నితిన్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి అనూష తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఈడీ లైట్ల కోసం వినతిపత్రం అందజేస్తున్న కొండగడప యువకులు



# అనాజపురం చౌరస్తాలో రోడ్డు ప్రమాదం

## -ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం అనాజిపురం చౌరస్తా 930పి నేషనల్ హైవే పై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే... శాలిగౌరారం మండలం ఎన్ జి. కొత్తపల్లి గ్రామానికి చెందిన కిరాణా వ్యాపారి మురారిశెట్టి చంద్రయ్య బైక్ పై మోత్కూరు వచ్చి కిరాణా సామాను తీసుకొని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా అనాజిపురం చౌరస్తాలో ఖమ్మం నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ప్రమాదంలో చంద్రయ్య తలకు బలమైన గాయమై తీవ్రంగా గాయపడ్డారు. 108లో చికిత్స నిమిత్తం అతన్ని నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. మోత్కూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
మంగళవారం
జనరల్ న్యూస్
18 - 08 - 2026


## కళ్యాణలక్ష్మీ పథకం కొనసాగించాలని..

# మోత్కూరులో బీఆర్ఎస్ రాస్తారోకో



- ❖ కళ్యాణలక్ష్మీ రద్దుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది
- ❖ లక్షల మంది ఆడబిడ్డల కోసం కేసీఆర్ తెచ్చిన పథకం
- ❖ మహిళల ఆగ్రహం చవిచూడాల్సి వస్తోందని హెచ్చరిక
- ❖ కళ్యాణలక్ష్మీ కొనసాగించి తులం బంగారం ఇవ్వాలని డిమాండ్

ప్రజావారధి/మోత్కూరు

పేదింటి ఆడబిడ్డల వివాహాల కోసం టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాన్ని ప్రారంభించి అమలు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ మహిళ విభాగం జిల్లా నాయకురాలు దబ్బేటి శైలజ, మాజీ వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మీ ఆరోపించారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా రద్దు చేయాలని చూస్తోందని, హైకోర్టులో కేసు వేస్తే ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్టే ఎత్తివేయించాలని, పథకాన్ని ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగించాలని, లేనిపక్షంలో మహిళల తిరుగుబాటులు చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన తులం బంగారం హామీని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మార్కెట్ మాజీ చైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి , కౌన్సిలర్ కొండ శోభ, మహిళ మండల అధ్యక్షురాలు మల్లం అనిత, పట్టణ అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతి, మంచె పద్మ, జానమ్మ, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, కొండ సోంమల్లు, మంచె గోవర్ధన్, డీవీ ఎంసీ మెంబర్ దాసరి తిరుమలేష్, పానుగుల్ల విష్ణుమూర్తి, బుషిపాక గణేష్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, సామ పద్మారెడ్డి, చేతరాశి వెంకన్న, ఎలగందుల అమరేందర్, అన్నందాసు విద్యాసాగర్, మొరిగాల వెంకన్న, మొరిగాల శ్రీను, జంగ సతీష్, చుక్క అశోక్, బందెల శ్రీను, కన్నెబోయిన లింగం, తాటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.






# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**రూ.లక్షా 40వేల సాయం అందజేసిన స్నేహితులు**

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎలిమినేటి సంతోష్ ఇటీవల మృతి చెందగా తోటి స్నేహితులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతోష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్నేహితులు భార్యాపిల్లలకు రూ.లక్షా 40 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కారు పోతుల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, మార్కెట్ డైరెక్టర్ ఎండి. సమీర్, గనగాని అనిల్ కుమార్, పురుగుల శ్రీను, ఎండి.షాకీర్, కాశమేని మహేందర్, అవిశెట్టి కిరణ్ కుమార్, బొల్లెపల్లి శ్రావణ్, బుర్ర సంతు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
18 - 08 - 2026

# కూచిపూడి నాట్యంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

## మోత్కూరు స్టూడెంట్స్‌కు ప్రశంసాపత్రాలు, అవార్డులు






**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అక్షర, సెయింట్ ఆన్స్, సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు కూచిపూడి నాట్యంలో చక్కని ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు, అవార్డులు అందుకున్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాదులోని తెలుగు లలిత కళాతోరణంలో తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో కూచిపూడిలో "తెలంగాణ తల్లికి వందనం - భరతమాతకు అభివందనం" అనే అంశంపై చేసిన కూచిపూడి నాట్యానికి అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు పసల విజయమరియన్న, రాజిడి రవీందర్ రెడ్డి, పాఠశాలల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు. అక్షర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చెందిన గాదెనబోయిన సాయినక్షత్ర, సేక్రెడ్ హార్ట్, సెయింట్ ఆన్స్ పాఠశాలలకు చెందిన పారునంది విమల, అస్మిత, హాసిని, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు చెందిన ఉజ్వల, చైత్ర, శ్రీనిధి, సాయి, ఉష, జైతిన్, జీవ, ఎడ్ల అర్జున్ శర్వరి, మౌనిక, ఇషా ప్రశంసా పత్రాలు, అవార్డులు అందుకున్నారు. వీరి వెంట కూచిపూడి, భరత నాట్యం గురువు దుస్సా మానస ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ అధ్యక్షులు పద్మా వెంకటేష్, కార్యదర్శి ఎం.రామదాసు, సంగీతిక కళా నిలయం అధ్యక్షురాలు జె.అనిత, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
18 - 08 - 2026

# కౌన్సిలర్లు నాకు సహకరిస్తలేరు

## మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య

### కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు

- బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి పార్టీని బద్నాం చేస్తున్నరు
- డెవలప్‌మెంట్ పనులు చేయకుండా అడ్డుకుంటున్నరు
- విషయంపై డీసీసీ అధ్యక్షున్ని ఆరా తీసిన మీనాక్షి నటరాజన్



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లపై మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ బలోపేతం, పార్టీలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సోమవారం భువనగిరిలో పీఏసీ(పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ) సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య..తనకు స్వంత పార్టీ కౌన్సిలర్లే సహకరిస్తలేరు.. బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి నన్ను ఇబ్బంది పెడుతున్నరు..డెవలప్‌మెంట్ పనులు చేయకుండా అడ్డుకుంటున్నరు.. అని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో పాటు కొందరు పార్టీ ముఖ్యులకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. ఎమ్మెల్యే, ఎంపీ వర్గాలుగా విడిపోయిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల మధ్య మొదటి నుంచి ఏకాభిప్రాయం లేక గొడవలు జరుగుతుండగా, మున్సిపల్ చైర్మన్ స్వప్న సోమనర్సయ్య పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జికి ఫిర్యాదు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. 12 మంది కౌన్సిలర్లతో 9 మంది కాంగ్రెస్, ముగ్గురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు గెలుపొందగా మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. చైర్మన్ ఎన్నిక నాటి నుంచే అంత ర్గతంగా ఉన్న అసమ్మతి కాస్తా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, మున్సిపల్ చైర్మన్ స్వప్నసోమనర్సయ్య ఏకపక్ష నిర్ణయాలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆ గొడవలు బహిరంగమయ్యాయి. చైర్మన్‌తో పాటు మరో ఇద్దరు కౌన్సిలర్లు ఎమ్మెల్యే వర్గంగా, ఆరుగురు కౌన్సిలర్లు ఎంపీ వర్గంగా ఉండటం తో ఇరువర్గాలు ఇప్పటికీ ఢీ అంటే ఢీ అంటున్నాయి. ఒకానొక దశలో కాంగ్రెస్ ఆరుగురు కౌన్సిలర్లు ఎమ్మెల్యే, చైర్మన్ ఒంటెద్దు పోకడలకు నిరసనగా పార్టీకి రాజీనామా చేసే వరకు వెళ్లారు. ఎమ్మెల్యే, చైర్మనే తమను లెక్క చేయడం లేదని, కలుపుకుని పోవడం లేదని, ఇష్టారాజ్యంగా బిల్లులు డ్రా చేస్తున్నారని ఆరుగురు కౌన్సిలర్లు చెప్తున్న నేపథ్యంలో కౌన్సిలర్లు తనకు సహకరించడం లేదని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జికి మున్సిపల్ చైర్మన్ చేసిన ఫిర్యాదుతో కౌన్సిలర్లు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి. కాగా మున్సిపల్ చైర్మన్ చేసిన ఫిర్యాదుపై మీనాక్షి నటరాజన్ డీసీసీ అధ్యక్షుడు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను ఆరా తీసినట్టు తెలిసింది.